

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 04 నవంబర్ 2025 పేజీలు : 04


# అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమైన ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం



ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం



ఎల్‌విపిఈఐ చిహ్నాన్ని ప్రారంభించిన దృశ్యం

- ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రముఖులు హాజరు
- నీలకంఠాపురంలో ప్రారంభమైన ఎల్‌వి.ప్రసాద్ వారి 25వ కంటి ఆసుపత్రి





మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావును సన్మానిస్తున్న రఘువీరారెడ్డి కూతురు, కోడలు, మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

**మడకశిర నవంబర్ 03 ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం డాక్టర్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవోపేతంగా ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం అతిరథుల మధ్య ఘనంగా ప్రారంభమైంది. సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ రఘువీరారెడ్డి ఒక్క ఆలోచనతో కంటి చూపుతో సతమతమవుతున్న ఐదు లక్షల మందికి ఆశ్రయం కల్పించేందుకు ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్నిట్యూట్ ఆసుపత్రి సహకారాన్ని కోరి పట్టుదలతో వారి కటుంబ సభ్యుల సహకారంతో ఎల్‌వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నీలకంఠాపురం డాక్టర్ శాంత మరియు డాక్టర్ జయరాంల నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ జి.ఎన్ రావ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో 24 ఆసుపత్రులను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తూ 25వ కంటి ఆసుపత్రిని నీలకంఠాపురంలో నేడు ప్రారం భించామని అన్నారు. మాజీ ఎంపి కేవిపి.రామచంద్ర రావ్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ప్రక్కన పెట్టి దేవాలయాల నిర్మాణాలలో ఉండిపోయారని అన్నారు. ఇప్పుడు ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు విషయంలో రఘువీరారెడ్డి కృషి పట్టుదల కార్యదీక్షతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేశారని ఇది ప్రపంచ ఖ్యాతి గాంచిన ఆసుపత్రి అని అన్నారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో ఓ దేవాలయం వెలసిందని, మనము ఏదేవాలయానికైనా వెళ్ళితే కళ్ళు మూసుకొని దేవున్ని ప్రార్థిస్తాము దేవాలయంలో కళ్లు మూసుకొంటాము కానీ ఈ దేవాలయం మూసుకొన్న కళ్లను తెరిపించే దేవాలయం ఇది అన్నారు. దేవాలయం నిర్మాణ సమయంలో దేవాలయం ఒక్కటే కాదు వైద్యం మరియు విద్య కూడా అవసరమని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో అప్పటితో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో మొదలు చేసి ఈవిషయాన్ని కేవిపి.రామచంద్రరావుకు తెలియజేసి అతని ద్వారా ఎల్‌వి.ప్రసాద్ వారి సహకారంతో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి సమగ్ర కంటి ఆరోగ్య వైద్య సేవల కోసం నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎంపి. మాజీ ఎంపి అనంత వెంకట్రమిరెడ్డి, మాజీ పిసిసి గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి మెంబర్ కొప్పులరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడి.శీలం, మాజీ ఎమ్మెల్యేలు నరసేగౌడు, వైటి.ప్రభాకర్‌రెడ్డి, కె.సుధాకర్, డాక్టర్ జి.తిప్పేస్వామి, కె.ఈరణ్ణలు మాట్లాడుతూ నీలకంఠాపురం లో ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రజలందరికి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇది పేద ప్రజల పాలిట ఒక గొప్ప వరంగా అభివర్ణించారు. రఘువీరారెడ్డి ఎంతో ముందు చూపుతో కంటి ఆసుపత్రి నిర్మాణం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌విపిఈఐ ఛైర్మన్ జిఎన్.రావు, వైస్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ తార ప్రసాద్‌దాస్. డాక్టర్ రోహిత్‌ఖన్నా, హోట్టేబెట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు, పావగడ జపానంద స్వామి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దమయంతి, తుంకూర్ రాజన్న, మహేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌతమ్, దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హిందూపురం కాంగ్రెస్ నాయకుడు కేటీ శ్రీధర్, మాజీమంత్రి రఘువీరారెడ్డి సతీమణి సునీత రఘువీర్, కుమార్తె అమృత రఘువీర్, ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జనసందోహం



సామాన్యుడిలా ప్రజల మధ్యలో రఘువీరారెడ్డి



# డ్రోన్ సర్వేకు సన్నద్ధమైన సర్వే బృందం

- నేటి నుంచి సర్వేకు సమాయత్తం



ఏజీకే మైనింగ్ లో డ్రోన్ సర్వేను నిర్వహిస్తున్న సర్వే బృందం



ఆరవ మైనింగ్ లీజులో సర్వే నిర్వహిస్తున్న డ్రోన్

**డి.హిరేహాళ్, నవంబరు 3 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం మలపనగుడి సర్వే నంబర్ వన్ ఓఎంసీ గాలి జనార్దన్ రెడ్డి కి చెందిన అంతరగంగమ్మ లీజు 68.5 హెక్టార్లలోని మైనింగ్ లీజులో సర్వే బృందం సభ్యులు సోమవారం డ్రోన్ సర్వేకు శ్రీకారం చుట్టారు. సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ శాఖ, గనులు భూగర్భశాఖ, అటవీశాఖ ల సర్వే బృందం సంయుక్తంగా చేపట్టిన డ్రోన్ సర్వే ను ఏజీకే మైనింగ్ లీజు లో విజయవంతంగా పూర్తి చేసినట్లు స్థానిక మండల సర్వేయర్ రవితేజ తెలిపారు. ఏజీకే మైనింగ్ లో మంగళవారం ఈ సర్వే నిర్వహణకు సుప్రీంకోర్టు నియమించిన 6 మంది సభ్యుల బృందంతో కూడిన లీడర్ సర్వే చేపట్టడం జరుగుతుందని మండల సర్వేయర్ తెలిపారు. అదే సమయంలో మూడు శాఖలతో కూడిన సర్వే బృందం మరో ఐదు లీజులు ఓబులాపురం సర్వే నంబర్ వన్ లోని గాలి జనార్ధన రెడ్డి కి చెందిన మైనింగ్ లీజులు ఓఎంసీ1లో 25.98 హెక్టార్లు, ఓఎంసీ 2లో 39.5 హెక్టార్లు, ఏఎంసి లో 6.5 హెక్టార్లు లీజులతోపాటు వైఎం 20.24 హెక్టార్లు, హెచ్.సిద్దాపురం సర్వే నంబర్ వన్ లోని ఎస్.కె. మోడీకి చెందిన బిఐఓపి లో 27.12 హెక్టార్లు లో డ్రోన్ సర్వే చేపట్టనున్నారు. వివాదాస్పదమైన ఈ ప్రాంతంలోని ఐదు మైనింగ్ లీజుల్లో డ్రోన్ సర్వే పూర్తయిన వెంటనే లీడర్ టీం సభ్యులు పరిశీలించి లీజుల వారీగా వివాదాస్పదమైన సరిహద్దు రాళ్ల నిర్ధారించి ఏర్పాటుచేయనున్నారు. మండల పరిధిలోని ఓబులాపురం, హెచ్.సిద్దాపురం, మల్లపడగుడి గ్రామాల పరిధిలోని ఏజీకే, ఓఎంసీ1, ఓఎంసీ 2, ఏఎంసి, వై ఎం, బి ఐ ఓ పి ఆరు మైనింగ్ లీజుల్లో 187. 84 హెక్టార్లలో వివాదాస్పదమైన మైనింగ్ లీజుల బౌండరీలను డ్రోన్ సహకారంతో సర్వేలు నిర్వహించి సరిహద్దులు సరిదిద్ది వివాదానికి తెరదించనున్నట్లు ఆయా శాఖల అధికారులు చర్చించుకుంటున్నారు. డ్రోన్ సర్వే, లీడర్ సర్వేల అనంతరం సర్వే నిర్వహణకు సుప్రీంకోర్టు నియమించిన ఆరు మంది సభ్యుల కమిటీ చైర్మన్ రిటైర్డ్ జడ్జ్ సుధాంసుదులియ వివాదాస్పద 6 మైనింగ్ లీజులను సందర్శించి సరిహద్దులను పరిశీలించి టీమ్ సభ్యుల తో చర్చించి నివేదికలు తయారుచేసి సుప్రీంకోర్టుకు నివేదించనున్నట్లు అధికారులద్వారా తెలిసింది. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్ డి డి. వై. జయరాజ్, డిప్యూటీ డైరెక్టర్ సూర్యరావు, డ్రోన్ టీమ్ సర్వేయర్లు, గనులుభూగర్భశాఖ, అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో కదిరి ప్రాంతానికి ఒరిగింది శూన్యం

- కొత్త పింఛన్, నిరుద్యోగ భృతి ఊసే లేదు
- మీడియా సమావేశంలో వైసిపి నేత పూల శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర నాయకులు పూల శ్రీనివాస్‌రెడ్డి

**కదిరి, నవంబర్ 3 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలం పెద్దన్న వారిపల్లిలో ఈ నెల 1న ముఖ్యమంత్రి పర్యటనతో ఈ ప్రాంత ప్రజలకు ఒరిగింది శూన్యమని వైసిపి నేత పూల శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తలుపుల మండలానికి గతంలో ఇద్దరు ముఖ్యమంత్రులు జలగం వెంకటరావ్, రాజశేఖర్‌రెడ్డిలు పర్యటించారు. రాజీవ్ పల్లె బాటతో రాజశేఖర్‌రెడ్డి పర్యటించినప్పుడు ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరిస్తూ, హామీలు ఇచ్చి ఆ హామీలతోపాటు ప్రాంత ప్రజలకు అనేక హామీలు ఇవ్వడంతోపాటు వందలాది పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాలువను ఎన్టీఆర్ ప్రారంభిస్తే దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆ కాలువను పూర్తి చేసి అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలను తీసుకొచ్చిన ఘనత తమ పార్టీ నాయకులదే అన్నారు. నిత్యం సొంత భాబాయ్‌ని హత్య చేయడానికి కదిరిలో గొడ్డలి కొన్నారని మాట్లాడుతున్నారని, వైసిపి ప్రభుత్వ హయాంలో హత్యకు గురైతే తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి సిబిఐ విచారణకు ఆదేశించింది జగన్‌మోహన్‌రెడ్డి అని, నిరంతరం నేరస్తుడు అంటూ తమ నాయకునిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. గతంలో కదిరి నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన హంద్రీనీవా కాలువలను వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే పూర్తి చేస్తే మీరు ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో మాట ఇచ్చి కృష్ణ జలాలను కొండా రెడ్డి చెరువుకు తీసుకెళ్లారన్నారు. నీరు వృథాగా పోతుంటే ఆ కాలువకు అడ్డుకట్ట వేయాలేని దుస్థితి మీ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు నేరాలను కట్టడి చేసింది తమ ప్రభుత్వంలోనేనని ఆయన అన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటించకపోవడం, 50 సంవత్సరాలు పైబడిన వారికి కొత్త పింఛన్లు ఇస్తాననడం, మహిళలకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న మాట ఏమైందని, స్థానిక ప్రజా ప్రతినిధిని నిలదీశారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో 20వేలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది 6వేలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీల అమలు ఊసే లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పరికి సాధిక్‌బాషా పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ పై నిత్యం నిఘా ఉండాలి

- బీసీ హాస్టల్స్ మౌళిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి
- అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
- వివిధ శాఖల అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం నవంబరు 03 ప్రభాతవార్త**

వ్యవసాయ మార్కెట్ యార్డు పై ప్రత్యేకమైన నిఘా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు.

అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులతో జరిగిన సమావేశంలో పలు అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పశువుల సంత, చీనీ మార్కెట్ తో పాటు ఇతర వాటిలో రికార్డులు సరిగా ఉండాలన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది ఉండకూడదని అలాగే అదనంగా వసూళ్లు చేయడం వంటివి ఉండకూడదన్నారు. ఏ రోజైనా సరే తానే ప్రత్యక్షంగా వచ్చి రికార్డులు, అక్కడి పరిస్థితులు చూస్తానన్నారు. ఎక్కడా తేడా ఉన్నా సంబంధిత సిబ్బంది, అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రైతులకు మార్కెట్ యార్డులో మౌళిక వసతులు కల్పించాలన్నారు. బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల వార్డెన్లతో జరిగిన సమీక్షలో హాస్టల్స్ లో ఎంత మంది పిల్లలున్నారు. వారికి అక్కడ అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందాలన్నారు. అమ్మాయిల వసతి గృహాల వద్ద భద్రత ఉండాలని. వార్డెన్ల నిఘా ఉండాలన్నారు. అనుమతి లేకుండా బయట వ్యక్తులు లోనికి రాకూడదన్నారు. వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ తో జరిగిన సమావేశంలో ఆసుపత్రుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. పాతూరు సీడీ ఆసుపత్రితో పాటు ప్రభుత్వాసుపత్రిలలో పెండింగ్ పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. పనులు వేగంగా జరగాలని, నాణ్యతతో ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# ఎవరిదీ పాపం..?




- అధికారుల నిర్లక్ష్యమా.. కాంట్రాక్టర్ అలసత్వమా..
- ప్రమాదపుటంచున పెన్నానది కాజ్‌వే రోడ్డు

**పామిడి, నవంబర్ 03 ప్రభాతవార్త**

నిరంతరం వాహనాల రాకపోకలతో బిజీగా ఉన్నటువంటి పామిడి-కల్లూరు మధ్యనున్న పెన్నానది కాజ్‌వే రోడ్డుకు పెద్దపాటి రంధ్రం ఏర్పడి ప్రమాదపుటంచున దర్శనమిస్తుంది. కాజ్‌వే రోడ్డు ధ్వంసం అవుతున్న ప్రతిసారి అటు టిడిపి ఇటు వైసీపీ పాలనలో రూ.కోట్ల నిధులతో మరమ్మత్తు పనులు చేపడుతూనే ఉన్నారు కానీ అధికారుల నిర్లక్ష్యమో.. కాంట్రాక్టర్ అలసత్వమో.. ఏమో పనులు ముగించిన కొంత కాలానికే రోడ్డు చీలకలు ఏర్పడటం, రంధ్రాలు పడటం పరిపాటిగా మారిపోతుందన్నది పలువురి వాధన. ఈక్రమంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు వాటిని పర్యవేక్షించే సంబందిత అధికారులకు కాసుట పంట కురిపిస్తుండగా పటిష్టమైన రోడ్డు నిర్మాణం మాత్రం జరగదేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్దిగాంచిన పామిడికి వ్యాపారం నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి అనునిత్యం వేలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్న నేపదనయంలో పెన్నానది కాజ్‌వేపై అణునిత్యం బస్సులు, ఆటోలు, ప్రైవేట్ వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో రోడ్డుకు పెద్దపాటి రంధ్రం ఏర్పడటం కారణంగా బస్సులు ఇతర వాహనాల డ్రైవర్లు ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదాలు సంబవించి ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత తరుణంలో రోడ్డుకు పెద్దపాటి రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా మారినప్పటికీ సంబందిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేస్తూ గగ్గోలు పెడుతున్న అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప అసలు ప్రమాదాలే జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవంటూ పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా సంబందిత అధికారులు, పాలకులు స్పందించి పెద్దపాటి రంధ్రం ఏర్పడి ప్రమాదకంగా మారిన పెన్నానది కాజ్‌వే రోడ్డును పరిశీలించి రోడ్డు నాణ్యతను గుర్తించి పటిష్టమైన రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పెద్దపాటి రంధ్రం ఏర్పడ్డ దృశ్యం

# డీఈఓ ఆఫీస్ లో సెక్షన్ల గోల...!

- ఎగ్జామ్ సెక్షన్ వద్దని లెటర్ రాసిచ్చిన ఓ క్లర్క్
- డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్‌కు కీలక సెక్షన్
- మరొక జూనియర్ అసిస్టెంట్‌కు కొత్తగా సెక్షన్ సృష్టించిన అధికారి
- ఫైల్స్ విషయంలో ఓ పర్యవేక్షకులు, ఓ క్లర్క్ మధ్య ఘర్షణ తెలిసినా పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ నవంబర్ 3 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల మధ్య సెక్షన్ల గోల జరుగుతుంది. రెగ్యులర్ ఉద్యోగులకు కీలక సెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. కానీ డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కు కీలక సెక్షన్ ఇవ్వడం, మరొక జూనియర్ అసిస్టెంట్ కు కొత్తగా సెక్షన్ సృష్టించడం, తనకు ఎగ్జామ్ సెక్షన్ వద్దని ఓ క్లర్క్ లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. ఫైల్స్ విషయంలో ఓ పర్యవేక్షకులు, ఓ క్లర్కు మధ్య ఇటీవల ఘర్షణ చోటు చేసుకుంది. ఈ విషయాలు తెలిసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు, ఇతర కింద స్థాయి ఉద్యోగులకు దాదాపు నాలుగు నెలల క్రితం సెక్షన్లు కేటాయిస్తూ విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అందులో సీనియర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి కి ఎగ్జామ్ సెక్షన్ కేటాయించడం జరిగింది. అయితే ఆయన ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎగ్జామ్ సెక్షన్ విధులు నిర్వహిస్తూ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. అయితే ఆయనకు ఇక్కడ కూడా ఎగ్జామ్ సెక్షన్ కేకయించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకు ఈ సెక్షన్ వద్దని, మరొక సెక్షన్ కేటాయించాలని అప్పుడే జిల్లా విద్యాశాఖ అధికారికి రాతపూర్వకంగా లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. కానీ అధికారులు సమస్యను పరిష్కరించడానికి తీసుకోకుండా ఓ పర్యవేక్షకులు చెప్పినట్లు వింటూ అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని మానసికంగా ఆవేదన చెందు తున్నారు. అంతేకాకుండా రెగ్యులర్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు సెక్షన్లు కేటాయించాలి. కానీ కొన్నేళ్లుగా డిప్యూటేషన్ మీద జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే కొనసాగుతున్న జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ కు సెక్షన్ మార్చుకుండా ఒకే సెక్షన్ లోనే కొనసాగించడం పలు విమర్శలకు దారి తీస్తుంది. మరొక జూనియర్ అసిస్టెంట్ నాగరాజుకు సెక్షన్ లేక పోయినప్పటికీ అతను తన సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఓ అధికారి మరొక సెక్షన్ లోని మోడల్ స్కూల్స్ మాత్రమే సెక్షన్ గా కొత్తగా తయారు చేసి కేటాయించడం, సంబంధంలేని సెక్షన్లలోని ఫైల్స్ కూడా అతనికి అప్పగిస్తుండడం పలు విమ ర్శలకు దారితీస్తుంది. ఇదే విషయంపై విజయవాడ ఓ పర్యవేక్షకులు, ఓ సీనియర్ అసిస్టెంట్ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ విషయం అధికారులకు కూడా తెలుసు. అంతే కాకుండా ఇటీవల జరిగిన బదిలీల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు అలా వెళ్లి ఇలా అనంతపురం జిల్లాలో టెక్స్ట్ బుక్స్ విభాగానికి బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి ను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి డిప్యూటేషన్ మీద వేసుకోవడానికి ఓ పర్యవేక్షకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీనిని ఇతర ఉద్యోగులు అంతర్గతంగా విభేదిస్తున్నారు. ఇలా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉద్యోగుల మధ్య గత కొన్ని నెలలుగా సెక్షన్ల గోల కొనసాగుతుంది. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్యోగుల మధ్య ఉన్న సెక్షన్లో గోల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. అయితే దీనిపైన అధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే. వెంటనే పరిష్కరిస్తాం: డీఈఓ ఎం. ప్రసాద్ బాబు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇటీవల సెక్షన్లు కేటాయించడం జరిగింది. అయితే ఒక సీనియర్ అసిస్టెంట్ ఎగ్జామ్ సెక్షన్ వద్దని లెటర్ ఇచ్చిన మాట వాస్తవమే. ఉద్యోగుల మధ్య నెలకొండ శిక్షణ గోల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాము.



02ATP27_02ATP27.qxd 03-11-2025 PM 10:48 Page 1



## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బెలుగుప్ప మండల స్థాయి వాలీబాల్, కోకో పోటీలు

బెలుగుప్ప, నవంబర్ 3 ప్రభాతవార్త



ఎంపికైన బాలికల విభాగం



ఎంపికైన బాలుర విభాగం

స్కూల్ గేమ్ ఫెడరేషన్ బెలుగుప్ప మండల స్థాయి అండర్-14 వాలీబాల్ బాల, బాలికలు అండర్-14, 17 కోకో బాల,బాలికల పోటీలు, ఎంపికలు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్పలో నిర్వహించారు. మండలంలోని 6 పాఠశాలలు పాల్గొన్నాయి. అండర్-14 వాలీబాల్ బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం మొదటి స్థానం, బెలుగుప్ప రెండో స్థానం, అండర్-14 వాలీబాల్ బాలికల విభాగంలో నరసాపురం మొదట స్థానం, కెజిబివి బెలుగుప్ప రెండవ స్థానం, అండర్-14 కోకో బాలుర విభాగంలో నరసాపురం ప్రథమ స్థానం, అంకంపల్లి ద్వితీయ స్థానం, అండర్-14 కెజిబివి బాలికల విభాగంలో నరసాపురం ప్రథమ స్థానం, అంకంపల్లి ద్వితీయ స్థానం, అండర్-17 కోకో బాలుర విభాగంలో నరసాపురం మొదటి స్థానం సాధించాయి. ఈ మండల స్థాయి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాలీబాల్ అండర్-14, కోకో అండర -14, 17 బాల, బాలికల జట్లను ఎంపిక చేసి బెలుగుప్ప మండలం నుండి కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్‌లో 4వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాపిరిలో జరిగే అండర్-14, 17 బాల బాలికల కోకో, 5వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాటకల్లులో జరిగే అండర -14 బాల, బాలికల వాలీబాల్ కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ పోటీలలో పాల్గొంటారు. గెలుపొందిన, డివిజినల్ లెవెల్‌కు ఎంపికైన జట్లను ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఎంఈఓ-2 హరికృష్ణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ రుద్రన్న, పిడిలు గోపాల్ రెడ్డి, పద్మజ, కోటప్ప, రాఘవేంద్ర, పిఈటి అనిత, ఉపాధ్యాయులు సరిత, గోవిందరెడ్డి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొని గెలుపొందిన జట్లను అభినందించి డివిజనల్ లెవెల్‌లో చక్కగా రానించి మన మండలం ప్రథమ స్థానం సాధించడానికి కృషి చేస్తామన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



దుస్తలను పంపిణీ చేసిన దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 3 ప్రభాతవార్త

పయ్యావుల సోదరుల స్ఫూర్తితో స్థానిక ఉన్నత పాఠశాల క్రీడాకారులు 25 మందికి టీడీపీ నాయకులు మల్లికార్జున పెద్దతిప్పయ్యలు క్రీడాదుస్తులు పంపిణి చేశారు. ఎస్ఎంసి ఛైర్మెన్ రుద్రయ్య ఎంఈఓ-2 హరికృష్ణ హెచ్ఎం వెంకటప్రసాద్ పీడీ గోపాలరెడ్డిలు పాల్గొన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి. క్రీడలు దేహదారుడ్యానికి మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపాడుతాయని మల్లి బావ పేర్కొన్నారు. 25 మందికి రూ.7,500 విలువచ్చేసే దుస్తులు పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### ధర్మకర్త గాజుల విజయ్ కుమార్

కనేకల్లు నవంబర్ 03 ప్రభాతవార్త



ధ్వజస్తంభానికి పూజలు నిర్వహిస్తున్న ధర్మకర్త విజయకుమార్

కనుల పండుగగా శ్రీ కళేశ్వర స్వామి దేవాలయం నందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగిందని ఆలయ ధర్మకర్త గాజుల విజయ్ కుమార్ తెలిపారు. కణేకల్ మండలం మల్యం గ్రామంలో శ్రీ కల్లేశ్వర స్వామి ద్వాజస్తంభ కార్యక్రమం లో శ్రీ మూర్తుంజయస్వామి శ్రీ వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మేళ తాళాలతో వేదవతి హగిరి వద్ద గంగపూజ నిర్వహించి గంగ జలమును దేవాలయానికి తీసుకొచ్చారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన సాయంత్రం వేదంపండితులు చే వివిధ హోమాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు ఆదివారం సోమవారం నిర్వహించారు. ఈ దైవ కార్యమునకు గ్రామ పెద్దలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో సహకరించి విజయవంతం చేశారని ఆలయ ధర్మకర్త గాజుల విజయకుమార్ తెలిపారు

## 6న వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాల వేలం

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త



ఎక్సైజ్ సిఐ సోమశేఖర్

కళ్యాణదుర్గం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 6వ తేదీన గురువారం రోజు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ సోమశేఖర్ తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళ్యాణదుర్గం నందు వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న 10 వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని వేలం నందు పాల్గొను వారు వారి యొక్క ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ లు (బిళీగి వుండవలెను) తీసుకొని 6వ తేదీన ఉదయము స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్దకు వచ్చి డిపాజిట్ మొత్తము మూడు వేల రూపాయలను కట్టాలన్నారు.ఎంట్రీ పాస్ పొంది వేలంలో తీసుకున్న వాహనాలకు డబ్బు తో పాటు 18 శాతం జీఎస్టీ ను చెల్లించి వాహనాలను తీసుకెళ్లవచ్చునని ఆయన తెలిపారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

శెట్టూరు, నవంబర్03ప్రభాతవార్త



వాల్మీకి విగ్రహాన్నిపూల మాలలతోఅలంకరించిన దృశ్యం

పరమ పవిత్రమైన రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించడంతో పాటు సామరస్యం,ప్రేమ, త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని మహర్షి వాల్మీకి చూరగొన్నారని వాల్మీకిసోదరులన్నారు. మండల కేంద్రంలో స్థానిక వాల్మీకి విగ్రహానికి వాల్మీకిలందరూ కలసి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం ప్రతి ఇంటి ఆడపడచులు జ్యోతులతో ఉరేగించి ఘనంగా వాల్మీకి జయంతిని జరుపు కున్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు బోయ తిప్పేస్వామి, చటాకుల రామాంజనేయులు, ఓబులయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో చాకర్లపల్లి రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి

హిందూపురం టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త

నిలిచిపోయిన చాకర్లపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభించి ఏడాదిలోపు బ్రిడ్జి మొత్తం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి వెల్లడించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మరో 29 కోట్ల రూపాయలు మంజూర టెండర్లు పూర్తయ్యాయని పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు హిందూపురంలో స్టాపింగ్ కోసం రైల్వే మంత్రి సోమన్న తో మాట్లాడామని పది రోజుల్లో ఇది అమల్లోకి వస్తుందని చెప్పారు. మరోవైపు బళ్లారి తుంకూర్ రైల్వే లైన్ పనులు 18 ఏళ్లుగా పెండింగ్లో ఉన్నాయని 250 కోట్ల రూపాయలు కేంద్రం నిధులు కేటాయించినందున బళ్లారి నుంచి మడకశిర వరకు రైల్వే లైన్ పూర్తయి ఆరు నెలల్లో రైలు మడకశిర వస్తుందని చెప్పారు. అదేవిధంగా 2027 లోపు తుంకూర్ వరకు పనులు పూర్తి అవుతాయని చెప్పారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం

కంబదూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



ఆత్మనిర్భర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం బీజేపీ మండల కన్వీనర్ కావేటి రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇన్చార్జి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెక్క సుబ్రహ్మణ్యం హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం బిజెపి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి స్వదేశీ స్టిక్కర్లను అతికించారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి భారతదేశ ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపీ మాజీ మండల కన్వీనర్ చక్రవర్తి , గంగాధర,గొల్లపల్లిమారెప్ప, నారాయణ, మనోజ్ తదితరుల పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ సేవా ప్రత్యేక శిబిరం

గుమ్మఘట్ట నవంబర్ 03 ప్రభాతవార్త




ముగింపు సభలో పాల్గొన్న అధికారులు

కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం 3 ప్రత్యేక శిబిరం 7వ రోజు కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు వీరాపురం తాండా నందు రామాలయం పక్కన అపరిశుభ్ర ప్రదేశాన్ని పరిశుభ్రం చేశారు. అనంతరం ఎంపీపీ స్కూల్ నందు ప్రత్యేక సదర ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రధానో పాధ్యాయులు శ్యాంసన్ మాట్లాడుతూ, మా స్కూల్ అంటే మా గ్రామం అని మా గ్రామం తరఫున ఎన్ఎస్ఎస్ వాలంటరీలకి ధన్యవాదాలు అన్నారు మా స్కూల్లో ప్రత్యేక శిబిరానికి మునుపు తర్వాత స్పష్టంగా కనిపిస్తున్నదని స్కూలు ముందర భాగంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడం చిన్న విషయమేమీ కాదన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా" యస్. శ్రీనివాసులు గారు మాట్లాడుతూ కే.టి.ఎస్ భవిష్యత్తు కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల పైన ఉందన్న సత్యాన్ని గ్రహించాలని, ఇక్కడ వ్యక్తులపైన కంటే సంస్థ పైనే మంచి చెడు ఉంటాయని తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ వాలంటీర్లు ఒక సైన్యం లాగా వారిని నడిపించే నాయకుడు లాగా ఎన్ఎస్ఎస్పిఒ అంకితభావంతో పనిచేయడం ఆదర్శనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ పిఒ ఎన్ఎస్ఎస్ పిఒ డి నారాయణ మాట్లాడుతూ, పాఠశాల హెడ్మాస్టరు ఇతర ఉపాధ్యాయ బృందం ఎంతో సహాయ సహకారాలు అందించడం అలాగే గ్రామ సర్పంచ్ నాగరాజు, గ్రామ పెద్ద మనుషులు తిప్పేరుద్ర, సత్యనారాయణ తదితరులు ప్రోత్సాహాలు మమ్ములను విజయవంతంగా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడానికి ఉపయోగపడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్ మోహన్ బాబు,చిత్రయ్య ప్రశాంత్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, విద్యార్థి నాయకుడు కుమార్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఏడు రహదారులకు అనుమతులు

### ఎమ్మెల్యేని సన్మానించిన మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త




ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మండల కన్వీనర్ శ్రీరాములు

మండల వ్యాప్తంగా ఏడు రహదారులు మంజూరు కావడంతో సోమవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును బ్రహ్మసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాల బండ్ల శ్రీరాములు ఎమ్మెల్యే సురేంద్ర బాబును సాలువా పూల దండలతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలేపల్లి నుండి బైరవని తిప్ప మామిడాల నుండి ఎర్రడికేరా పాల వెంకటాపురం నుండి జింకలదొడ్డి కొండాపురం నుండి కొండాపురం గేట్ వరకు ఎర్రడికేరా నుండి ఎర్రప్ప దొడ్డి కళ్యాణదుర్గం నుండి కన్నేపల్లి కన్నేపల్లి నుండి ముద్దలాపురం గ్రామాలకు రహదారులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం కు తా రోడ్డు మంజూరు చేస్తామని కళ్యాణదుర్గం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు.

## రైల్వే ప్రాంగణంలో ఎగరని జాతీయ జెండా

గుంతకల్ రైల్వే నవంబర్ 3. ప్రభాతవార్త




జాతీయ జెండా లేకుండా స్థూపం దర్శనం

ఇండియాలో కొన్ని ముఖ్య పట్టణాల్లో ప్రభుత్వ పాలకులు మరియు నేతలు జాతీయ జెండాకు ఎంతో గౌరవంగా రెపరెపలాడాలని ఎత్తయిన స్థూపాన్ని ఏర్పాటు చేసి జాతీయ జెండాను ప్రతి భారతీయుడు గుర్తించి గౌరవించాలని జెండాలను ప్రతి ప్రధాన పట్టణంలో నెలకొల్పేలా కృషి చేశారు. అయితే మన గుంతకల్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. ప్రతినిత్యం జాతీయ జెండాకు రెపరెపలాడేది గత కొద్ది రోజులుగా ఆ జెండాన్నే కనుమరుగైపోయింది. ఇది చూసి ప్రజలు ముక్కున వేసుకుంటున్నారు. బాగోగులు చూసే అధికారులు కరువయ్యారు. అధికారులు వాటి ని మరిచి అటు పక్క చూడడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైల్వే ప్రాణంగా ప్రాంగణంలో జాతీయ జెండాను రెపరెపలాడేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆ పాఠశాలలో బోరు నీరే దిక్కు



శుద్ధ జల వాటర్ సదుపాయం లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు

కంబదూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

సర్కార్ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ప్రవేట్ బడులకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతున్న ప్రభుత్వ పాలకులు కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కనీస త్రాగు నీటి సౌకర్యాన్ని కల్పించడంలో విఫలమవుతున్నారు. కంబదూరు మండలం నూతిమడుగులోని ఆంధ్రప్రదేశ్ బాలుర గురుకుల పాఠశాలలో 460మంది విద్యార్థులు చదువును అభ్యసిస్తుండగా సరైన త్రాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ చాలా రోజుల నుంచి పనిచేయకపోవడంతో విద్యార్థులు బోరుబావి నీటినే తాగల్సినదుస్థితి ఏర్పడింది. ఇక ఆపాఠశాలలోని మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. బోరు నీటిలో మలినాలు ఉండడంతో కలుషిత నీటిని తాగడం వలన విద్యార్థుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయమై పాఠశాల ప్రిన్సిపల్ జయప్పతో ఫోన్లో మాట్లాడగా పాఠశాలలో ఉన్న శుద్ధ జల వాటర్ ప్లాంట్ పూర్తిగా రిపేర్ రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులు బోరు నీటిని తాగాల్సి వస్తుందన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు,దాతల సహాయంతో శుద్ధ జల నీటిని కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేశామని తెలిపారు. శుద్ధ జల వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తుల పనులు చేయించిన అనంతరం విద్యార్థులకు శుద్ధ జల వాటర్ అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు , ప్రభుత్వ పాలకులు వెంటనే చర్యలు తీసుకొని మినరల్ వాటర్ సదుపాయం పునరుద్ధరించాలని విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

## లేపాక్షి ఆలయంలో కార్తీక మాస పూజలు

లేపాక్షి నవంబర్ 03 ప్రభాతవార్త:



పాపనాశేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి వీరభద్ర ఆలయంలో వెలసిన పాపనాశేశ్వర స్వామికి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ , శ్రీనివాస్ కుమార్ పాపనాశశ్వర స్వామికి అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఆలయానికి వచ్చే భక్తుల దర్శనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయంలో పంచలింగాలకు ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్తీక మాసం నాలుగో సోమవారం ఆలయానికి వచ్చే భక్తులకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఐ నరేంద్ర , ఈవో నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున పురా వాస్తు శాఖ సహాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.



అభిషేకం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ రమనందన్

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు కొండూరు పాఠశాల విద్యార్థిని ఎంపిక

లేపాక్షి నవంబర్ 03 ప్రభాతవార్త :



విద్యార్థినిలు అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రావణి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శేషగిరిబాబు, పిఈటి శివకుమార్‌లు తెలిపారు. 9వతరగతి చదువుతున్న విద్యార్థిని శ్రావణి అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పిఈటి మాట్లాడుతూ లేపాక్షి మండల స్థాయిలో శ్రావణి ప్రతిభ కనబరిచిందన్నారు. పెనుగొండ డివిజన్ స్థాయిలో నుంచి జిల్లా స్థాయికి ఎంపికైందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 32 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు పోటీ పడగా అందులో ఐదు మంది ఎంపికయ్యారన్నారు. అందులో శ్రావణి ద్వితీయ స్థానం కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపిక అయింది. ఈనెల 7 నుండి 9 వరకు మన్యం జిల్లా, పార్వతీపురంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నారు.ఆ పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందనితెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా సోమవారం పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు హెచ్ఎం , పిటి తదిత ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.

## నియోజకవర్గంలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

### -పీజీఆర్ఎస్‌లో తహశీల్దార్‌కు విన్నవించిన రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరింది. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం గౌరవాధ్యక్షులు బి.జ్ఞానమూర్తి తదితరులు తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఈఏడాది అతివృష్టి,అనావృష్టి కారణంగా ఖరీఫ్, రబీ పంటకాలాల్లో సాగైన వేరుశెనగ, పప్పుశెనగ తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులతో వేరుశెనగ తదితర పంటలు దెబ్బతినగా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రకటించిన కరువు మండలాల జాబితాలో నియోజకవర్గంలోని మండలాలకు స్థానం దక్కలేదన్నారు. ఇటీవల తుఫాన్ల ప్రభావంతో కురిసిన వర్షాలకు తొలగించి పొలాల్లో నూర్పిడి కోసం ఉంచిన వేరుశెనగ పంటతోపాటు పక్షం రోజుల వయసుగల పప్పుశెనగ, మొక్కజొన్న, కంది తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. జిల్లా అంతటినీ కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు పంటనష్ట పరిహారం, బీమా సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మురళీ, జి.శీనప్ప, కె.సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ

### బిఎన్ హళ్లిలో నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త



ప్రారంభోత్సవానికి ఎడ్ల బండి పై వస్తున్న ఎమ్మెల్యే కాలవ

నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం మొదలు నుండి సచివాలయం వరకు ఎడ్లబండి పై ఊరేగింపుగా చేరుకున్నారు అనంతరం 43 లక్షల 60 వేల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మండల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాల్వ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకుముందు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న పంచాయతీరాజ్ డిఇ సుధాకర్ నాయక్ మండల టిడిపి కన్వీనర్ హనుమంతు టిడిపి సీనియర్ నాయకుడు కాటా వెంకటేశులు సర్పంచులు వన్నూరు స్వామి మల్లేషప్పా అశోక్ గొల్లవన్నూరు స్వామి గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది బి.ఎన్.హళ్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికులు షెల్టర్ ను కల్పించండి

### రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు..

గుంతకల్ రైల్వే నవంబర్ 3. ప్రభాతవార్త



నిరుపయోగంగా ఉన్న రైల్వే ప్రయాణికులు సెల్టర్..

గుంతకల్ రైల్వే స్టేషన్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యాలతో నిర్మించిన రైల్వే స్టేషన్ ఇటు ప్రయాణికులకు మరియు చూపరులకు ఎంతో అద్భుతంగా కనపడుచున్నది. ప్రతినిత్యం వేలాదిమంది రైలులో ప్రయాణం సాగిస్తున్నారు. ఈ రైల్వే స్టేషన్ నుంచి వివిధ రాష్ట్రాలకు రైల్వే సేవలు అందిస్తున్నారు. ప్రతినిత్యం రద్దీగా ఉండే రైల్వే స్టేషన్ ప్రయాణికులకు సౌకర్యంగా ఉన్న రైల్వే స్టేషన్ నుంచి వారి గమ్య స్థలాలకు చేరుకోవాలంటే కష్టాలు తప్పడం లేదు. రైల్వే ప్లాట్ఫారం నుంచి బయటకు వచ్చి నిలబడిన ఒకపక్క వర్షాలకు తడుస్తూ ఎండలకు భయపడుతూ బిక్కుబిక్కు బంటు స్టేషన్లోనే గడపవలసి పరిస్థితి ఏర్పడింది. ఆటో దిగి రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే ఆటో స్టాండ్ నుండి నిలువ నీడ లేదు. రైలు ప్రయాణికుడు నిలబడాలంటే వానకి ఎండకి ఉండాలి తప్ప ఎక్కడ చోటు లేదు. ఒకపక్క అధికారులు ప్రయాణికుల కొరకు ఏర్పాటుచేసిన సెంటర్లలో నిరుపయోగంగా ఏర్పడి బిక్షాటన చేసే వారికి షెల్టర్‌గా మరింది తప్ప వెళ్లే ప్రయాణికులు ఎటువంటి ఉపయోగం లేదు. రైల్వే స్టేషన్ నుండి ఆటో దెగ్గరకు వెళ్లాలంటే తడిసి ముద్దవాల్సిందే. ఆటో కోసం వేచి చూడాలన్న ప్రయాణికుల కోసం వేచి ఉన్న బంధువులు ఎండకి వానకి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు రైల్వే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని వారికి నీడను కల్పించి వారికి సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## పొగాకు నియంత్రణపై అవగహన




పొగాకు నియంత్రణపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 3, ప్రభాతవార్త

పొగాకు వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబు అన్నారు. సోమవారం కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి హాజరైన అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ బీడీ, సిగరెట్ ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యల గూర్చి ప్రజలలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజేష్ , మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ఎంపీడీవో ధనుంజయ, ఈఓఆర్డి సూర్యనారాయణ, ఏపీ ట్రాన్స్కో ఏ డి జయ కృష్ణ, ఆర్ అండ్ బి అధికారి ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి ఎల్లప్ప, సిడిపిఓలు ప్రసన్నలక్ష్మి ,పద్మావతి, మలేరియా సభ్యులు ఆఫీసర్ తిరుపాలయ్యా ,హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయం పై కార్తీకదీపం వెలిగించిన చైర్మన్

లేపాక్షి , నవంబర్ 03 ప్రభాతవార్త:



కార్తీకదీపంని వెలిగిస్తున్న ఆలయ చైర్మన్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర,వీరభద్ర స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ కార్తీకదీపం వెలిగించారు. కార్తీక సోమవారాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం ఆలయంలో కార్తీక దీపాన్ని వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా సాయంత్రం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ సింహ ద్వారా పైభాగంలో కార్తీకదీపం వెలిగించారు. కార్తీక జ్యోతిని భక్తులు అధిక సంఖ్యలో సందర్శించారు.

## శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

గుంతకల్లు,అక్టోబర్ 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం 2వ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకము, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి భక్తుల దర్శనార్థం దేవాలయంలో ఉంచారు.గుంతకల్లుకు చెందిన ఇల్లూరు శ్రీనివాసులు,ఇల్లూరు నాగేంద్ర కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.మహిళా భక్తులు కార్తీక దీపోత్సవ కార్యక్రమమం నిర్వహించారు.సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను కోనేటి దగ్గరికి తీసుకెళ్లి గంగా హారతి ఇచ్చారు.కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ కృష్ణయ్య,పాలకమండలి సభ్యులు,చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

03ATP03_03ATP03.qxd 03-11-2025 PM 11:38 Page 1



## 10 వ తేదీన కర్నూలు లో జరిగే వాల్మీకి బోయల దృఢ సంకల్ప ధీక్ష ను విజయవంతం చేయండి

అనంతపురం కల్చరల్, నవంబర్ 3, ప్రభాతవార్త



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

వాల్మీకి బోయల ఎస్టీ సాధన మరియు హక్కుల కోసం ఈ నెల 10వ తేదీన కర్నూలు లో జరిగే దృఢ సంకల్ప దీక్షను విజ యవంతం చేయవలసిం దిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు కేశవ మరియు జిల్లా అధ్యక్షుడు మాధవయ్య చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చెయ్యడం జరిగింది, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్టీ హోదా పునరు ద్ధరణ కోసం పోరాడుతున్న వాల్మీకి బోయ జాతిని అధి కారంలోకి వచ్చిన ప్రతీ ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందని తెలిపారు, అదే విధంగా ప్రస్తుతం రాష్ట్ర మరియు కేంద్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా గతంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కాల క్షేపం చేస్తోందని మండపడ్డారు, కావున కర్నూలులో జరిగే వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్షకు పెద్ద ఎత్తున వాల్మీకి బోయలు హాజరయ్యి ఐక్యతను చాటాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా కార్యదర్శి చలపతి, ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి ముత్యాలు, రుద్రంపేట కార్యదర్శి పెద్దన్న, కూడేరు మండల యూత్ ప్రెసిడెంట్ వీరా, రాప్తాడు మండలం యూత్ ప్రెసిడెంట్ మోహన్ మరియు నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల క్రాస్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్లేయకు కృతజ్ఞతలు

శింగనమల, నవంబర్ 3 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మవద్ద కొత్తగా నిర్మితమైన జాతీయ రహదారి వద్దకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే విద్యుత్ సైకర్యం కల్పిం చినందుకు ఆదివారం రాత్రి శింగనమల చెరువులో తెప్పోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రంగరాయలు రుషిస్పంగముని అన్నదాన సేవా సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు రుషి స్పంగముని చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అడిగిన వెంటనే విద్యుత్ సౌకర్యం, బోరు రిపేరీ చేయించారని, అలాగే ఆశ్రమ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారు కోరారు. కచ్చితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అనంతరం శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, ఎంపిడిఓ భాస్కర్, ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణలను సైతం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జె.రామ్‌చరణ్ యాదవ్, ఆదినారాయణ, నారాయణస్వామి, ఎర్రప్ప తదితరులు ఉన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలని ప్రధాన మంత్రికి లేఖ
### - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త



నల్లపల్లి విజయ్ భాస్కర్

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ రాష్ట్రంలో 2009 ముందు నియమింపబడిన ఉపాధ్యాయులందరూ టీచర్ ఎబిలిటీ టెస్ట్ అర్హత సాధించాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వడం సరైనది కాదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విమర్శించారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత సాధించాలని, టెట్ మినహాయింపు విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని విద్యాశాఖ అధికారులు చెప్పడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్‌లో సవరణలు చేయాలని భారత రాష్ట్రపతి, దేశ ప్రధాన మంత్రి, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రులకు లేఖ రాసినట్టు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ లేఖ రాసారు.

### ఆర్‌సిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జయరామిరెడ్డి నియామకం

అనంతపురం సిటీ, నవంబర్ 3 ప్రభాతవార్త

రెడ్డి కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఇల్లూరు జయరామరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రపరెడ్డి సురేందర్‌రెడ్డి ఉత్తర్వులు అందించారు. రెడ్డి కులస్తుల అభ్యున్నతికై సంఘం బలోపేతంలో భాగంగా రాష్ట్ర, జిల్లా కమిటీలలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారి నియామకాలు చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కోన రాజారెడ్డి తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో ఆర్‌సిడిఎస్ క్రియా శీలకంగా పని చేస్తున్న జయరామిరెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర అధ్యక్షులు సురేందర్‌రెడ్డి నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన జయరామిరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఆర్‌సిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో రెడ్లు ఎ దుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యార్థి ఎస్.రోహితీశ్వర్‌రాజ్‌కు అభినందనలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త



విద్యార్థి ఎస్.రోహితీశ్వర్‌రాజ్

స్థానిక మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.రోహితీశ్వర్ రాజ్ అండర్-14 ప్రాబబుల్స్‌లో మొత్తం 12 వికెట్లు తీసి టాప్ బౌలర్‌గా నిలిచి అనంతపురము జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సాయి విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం రోహితీశ్వర్ రాజ్‌కు అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించని సాయి విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యానికి అలాగే రోహిత్ యొక్క మొదటి కోచ్ చంద్రమోహన్, నరేష్, జోషి, యోగి, రోహిత్‌కు శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు కూడా ఈ సందర్భంగా తమ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కారుమూరి వెంకట్ రెడ్డిని కలిసిన రాయలసీమ ఉద్యమకారులు



కారుమూరి వెంకట్ రెడ్డితో రాయ లసీమ ఉద్యమకారులు నాగార్జునరెడ్డి

అనంతపురం, నవంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో

కర్నూల్ బస్సు దగ్ధం విషయ ములో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు నన్ను పోలీసులు విచారించారని తాడిపత్రికి చెందిన రాయలసీమ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షు లు నాగార్జున రెడ్డి తెలియజే శారు. ఆయన సోమవారం కర్నూల్‌లో కారుమూరి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. కర్నూలు బస్సు దగ్ధం విషయంలో సోషల్ మీడియాలో శివశంకర్ మద్యం తాగడానికి ఆ టైంలో ఎక్కడ మద్యం దొరికింది, ఎక్కడ మద్యం బెల్ట్ షాపులు ఉన్నాయి, యాక్సిడెంట్‌లో బతికిన వ్యక్తిని విచారణ చేస్తే నిజానిజాలు తెలుస్తాయని సోషియల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు సోమవారం కర్నూల్ కొండారెడ్డి బురుజు దగ్గర నున్న (నాగార్జునరెడ్డి) డిఎస్‌పి ఆఫీస్‌లో విచారణ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నాతోపాటు అరే శ్యామలను కూడా విచారించినట్లు తెలిపారు. వైఎస్ఆర్ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డిని, సివి రెడ్డిని సాయంత్రం 5గంటలకు రమ్మన్నారని తెలియజేశారు.

## సామాజిక సేవ ప్రతి ఒక్కరే బాధ్యత భవాని రవికుమార్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్
### - ఘనంగా జాతీయ సేవా పథకం శిబిరం వేడుకలు ముగింపు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

కురుగుంట గ్రామ పరిధిలో రైతు భరోసా కేంద్రం నందు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పి.భవాని రవికుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ నేతృత్వంలో సోమవారం వారం రోజులపాటు విద్యార్థులతో సామాజిక సేవలో భాగంగా ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రజలకు సామాజిక సేవలు అందించడాన్ని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.విష్ణు ప్రియ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డా.డి.మురళీధర్ రావు ఆదేశాల మేరకు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ మార్గదర్శకంలో స్వచ్ఛంద సంస్థలైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారాలతో వారం రోజులపాటు అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పి స్తూ వారిని చైతన్య పరచ డంలో మమేకమయ్యారని ఈ ముగింపు వేడుకలలో వచ్చిన అతిథులకు కురుగుంట స్థానిక నాయకులకు, ప్రజలకు, సామాజిక సేవా కార్యక ర్తలకు పేరుపే రునా హృ దయ పూర్వక నమస్సుమాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్‌ప్రసాద్, కార్యదర్శి మోహన్ కృష్ణ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బి.జీవన్ కుమార్, మై భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.శ్రీనివా సులు, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మణి దీపిక, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, సభ్యులు కే.మహేంద్ర, శిరీష, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.సహదే వుడు, మై భారత్ నోడల్ ఆఫీసర్ యం.అక్షుతా నంద, ప్లాస్మా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యం.నాగేంద్ర, కురుగుంట గ్రామ పంచాయతీ సెక్రటరీ సర్దార్ వలి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు తేజస్విని, వెంకట సాయి, చంద్రశేఖర్, ఫణిరాజ్, మైత్రి, హరిత, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిభవాని రవికుమార్

## జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనీ ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర
### - జీపు యాత్రను ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

జిల్లాలో నెలకొన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థుల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు రోజులపాటు జీపు యాత్రను ముఖ్య అతిథి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్‌తోపాటు జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి నగరంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ప్రస్తుత ధరలతో సంబంధం లేకుండా పాత పద్ధతిలోనే మెస్ చార్జీలు అమలు చేస్తున్నారని కాస్మోటిక్ చార్జీలు పూర్తిగా ఇవ్వడమే మర్చిపోయారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలుసుకుని భవిష్యత్తులో ఆ సమస్యల పరిష్కారాలికై ఉద్యమిస్తావని అన్నారు. ఈ యాత్రకు సంబంధించి అనంతపు రంలో మొదలయ్యి గార్లదిన్నె, సింగనమల, మీదుగా తాడిపత్రికి చేరుకుంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు చార్జీలు పెంచా లని, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, పాఠశాలలో భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతపురం యాత్ర ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు, శివ, భీమేష్, సూర్య ప్రకాష్, వంశి, హరూర్ రషీద్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్, జయవర్ధన్, ఓము తదితరులు పాల్గొన్నారు.



జీపు యాత్రను ప్రారంభిస్తున్న ఎస్ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్

## జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి
### నష్టపోయిన రైతులను ఆదుకోవాలి ! - ఎపి రైతుసంఘం మండల కమిటీ డిమాండ్

రాప్తాడు, నవంబర్ 3 ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ విజయ్‌కుమారికి డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఖరీఫ్ లో సాగు చేసిన వేరుశనగ ఇతర పంటలు సకాలంలో వర్షాలు రాకపోవడంతో పూర్తిగా దెబ్బ తిన్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు మండలాల ప్రకటనలో కరువు మండలంగా జాబితాలో చేర్చకపోవడం జిల్లాలో ఉన్నరైతులు కూలీలకు తీవ్ర నష్టం చేయడమే అవుతుంది అని అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు స్పందించి జిల్లాలో ఉన్న అన్ని మండలాలను కరువు మండలాల జాబి తాలో చేర్చి పంట నష్టపో యిన రైతులకు పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించి జిల్లాలో ఉన్న రైతు కూలీలను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేస్తున్న మండల అధ్యక్షులు పోతులయ్య

## విద్యుత్ శాఖ రీజనల్ సెక్రటరీపై చర్యలు తీసుకోండి
### - డీఆర్‌ఓకి విన్నవించిన పలువురు సంఘాల నాయకులు



డిఆర్‌ఓకి విన్నవిస్తున్న పలు సంఘాల నాయకులు

అనంతపురం కల్చరల్, నవంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ సెక్షన్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రీజినల్ సెక్రెటరీ 327, విద్యుత్ ఉద్యోగుల పరపతి సంఘం సొసైటీ సెక్రటరీ డి.రాఘవేంద్ర హర్షపై చర్యలు తీసుకోవాలని సంఘాల నాయకులు సోమవారం డీఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి.రాఘవేంద్ర హర్ష విధుల్లో ఎప్పుడైతే చేరాడో అక్కడినుండి ఈరోజు వరకు అతనిపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, ఇతని ఆస్తులపై విచారణ జరిపితే ఇతనికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని, 327యూనియన్‌ని అడ్డం పెట్టుకొని, సొసైటీ సెక్రటరీ అనే పోస్ట్‌కి అడ్డం పెట్టుకుని ఒకరి పేరు పెట్టి ఇంకొకరిపైన లోన్లు ఇప్పించి అందరిని బుట్టలోవేసుకుంటాడు. గతం వైసీపీ ప్రభుత్వంలో హవా నడిపించిన వ్యక్తి. మరీ ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇతనే హవా నడిపిస్తున్నాడన్నారు. ఈ రాఘవేంద్ర హర్ష, వీరి కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు బయటికి తీస్తే బ్యాంక్ అకౌంట్‌లో, ఫోన్ పేలు, వీరి బంధువులు పైన అక్రమంగా సంపాదించి పెట్టిన ఆస్తులు అప్పట్లో ఉన్న ఆస్తి అం తా ఇప్పట్లో ఉన్న ఆస్తి ఎంత నిజాలు బయటకు వస్తాయి. ఇతని పైన ఉన్న బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్లు ఇతని ఇంటి వారిపైన బ్యాంక్ అకౌంట్ స్టేట్మె ంట్లు ఇతని ఫోన్ పేలో అక్రమ ంగా వచ్చిన డబ్బును, ఇతను పైన ఆస్తులు అన్ని ఇన్కమ్ టా క్స్, విజి లెన్స్ వారు తనిఖీ చేస్తే నిజాలు బయటపడతాయని తెలియజేశారు. సెక్రెటరీ రాఘవేంద్ర హర్షపై రాష్ట్ర అధ్యక్షులు యాంటీ కరప్షన్ క్రైమ్ హ్యూమన్ ప్రొటెక్షన్, మా నవ హక్కుల సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితర సంఘం నాయ కులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్‌లో డిఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ప్రభుత్వలు మారుతున్నాయే తప్ప ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలం
### సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి

బుక్కరాయసముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త

ప్రజలకు అవసరమైన కూడు, గుడ్డ, ఇళ్ళు కల్పించడంలో ప్రభుత్వలు మారుతున్నాయే తప్ప ప్రజల అవసరాలు తీర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు విఫమైనారని సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యలయం ఎదుట సిపిఐ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితోటు నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణ స్వామి ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు.

ఈ సందర్బంగా వారు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉన్నది ప్రజలకు ఏ కష్టం వచ్చినా సిపిఐ పార్టీ ప్రజల పక్షాన అందుబాటులో ఉంటుందన్నారు. బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కాలనీలు వీరభద్రకాలని, కెవిఎస్‌నగర్, గిరిప్రసాద్‌కాలని కొన్ని సంవత్స రాలుగాగుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇంతవరకు కాలనీలకు ఇంటి పట్టాలు మంజూరుచేయలేదు, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటిస్థలాలు మంజూరు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన ప్రభుత్వం ఏర్పాటైం ఐ 18 నెలలు కావస్తున్న వాటిని అమలు చేయ డంలో విఫలమైనారని ప్రభు త్వన్ని ప్రశ్నంచారు. పంచాయితీ పరిదిలోని రాఘవేంద్రకాలని, గుజ్జలసర ళాదేవి నగర్, ఏబీ బర్దన్‌కాలని, శర్మకా లనిలో మౌళికసదు పాయాలు రో డ్లు, డ్రైనేజులు, తాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి హరిక్రిష్ణ, సిపిఐ మండల సహాయకార్యదర్శిలు రామాంజినేయులు, ఆనంద్, సుంకన్న. సర్దాం.శీనా, చిన్నతి రుపతయ్య, లక్ష్మీదేవి, శివమ్మ, కుళ్ళాయమ్మతదితిరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి

## శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక శోభ

బుక్కరాయసముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ముసలమ్మకట్ట వద్ద వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం కార్తీక శోభ నెలకొంది, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి, శ్రీ కాశీ విశాలాక్షికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధానస్వామి శ్రీ అన్నామలైస్వామిజీ తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ భక్తుల కోరికలు తీర్చి కొంగుభంగారమై కొలువున్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారికి కార్తీక మాసం కార్తీక శుద్ధ పౌర్ణమి రోజున నిర్వహించే అన్నాభిషేక దర్శనము వలన సర్వపాపాలు తొలగి ఐశ్వర్యాభివృద్ధి కలుగును స్వామివారి అన్నాభిషేకం యొక్క అన్న ప్రసాదం స్వీకరించడంవలన సర్వపాపాలు తొలగి అయురారోగ్యం కలుగును, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కి ఉదయం గణపతి పూజ, కలశపూజ, రుద్రాభిషేకం, పాలాభిషేకం ప్రత్యేకంగా నిర్వహిం చారు. అనంతరం స్వామి వారిని, కాశీవిశాలాక్షి ని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళహారతి నిర్వహించి అన్నధానకార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా భక్తులు దీపాలు వెలిగించుకొని ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మణికంఠ, రమణ, అమ్మవారిస్వామి శివభక్తులు తదితిరులు పాల్గొన్నారు.



ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి,



శ్రీ కాశీ విశాలాక్షి

## విజృంభించిన బౌలర్లు
### - సెంచరీ చేసిన ఆంధ్ర జట్టు బ్యాట్స్‌మెన్ జిఎస్‌పి తేజ



సెంచరీ చేసిన ఆంధ్ర జట్టు సభ్యులు జిఎస్‌పి తేజ



ఆంధ్ర-పాండిచ్చేరి మధ్య జరుగుతున్న మ్యాచ్ దృశ్యం

అనంతపురం సిటీ, నవంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న ఆంధ్ర, పాండిచ్చేరి జట్ల మధ్య జరుగుతున్న కల్నల్ సికె.నాయుడు ట్రోఫీ మ్యాచ్‌లో రెండో రోజు బౌలర్లు విజ ృంభించడంతో రెండు జట్లు కలిపి 10 వికెట్లు తీశారు. రెండో రోజు ఆటను ఆరంభించిన పాండిచ్చేరి జట్టు 337 పరుగులకు ఆల్ ఔట్ అయింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 3 వికెట్లు కోల్పోయి 184 పరుగులు సాధించింది. ఆంధ్ర జట్టులో జిఎస్‌పి తేజ 177 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో సెంచరీ సాధించి ఆంధ్రకు బలమైన ఆరంబాన్ని అందించారు. ఆంధ్ర భౌలర్లలో సుమిత్ 2 వికెట్లు, ఎస్ఎం రాజు 3 వికెట్లు, ఆదిత్యరెడ్డి 2, కమిళ్ హేమంత్‌రెడ్డి ఒకటి, డివి సాయి శ్రావణ్ ఒక వికెట్ తీశారు. పాండిచ్చేరి జట్టులో కృష్ణ యాదవ్ 2 వికెట్లు, సిసిర్ ఒక వికెట్ తీశారు. రెండో రోజు మ్యాచ్‌లను ఏసిఎ ప్రతినిధులు శివకుమార్, ఆదిత్యవర్మ, నిరంజన్, ఏడిసిఎ కార్యదర్శి భీమలింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మురళీ కృష్ణ, అడ్మిన్ మేనేజర్ సాగర్ చౌదరి, కోశాధికారి షబ్బీర్ అహ్మద్‌లు పర్యవేక్షించారు.

## ఎంఈఓ-2 సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

ఎంఈఓ 2 రామచంద్ర సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కె.పి నారాయణస్వామి, విసికె రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న మాట్లాడుతూ..విచారణ జరపకుండా, ఏ తప్పు చేయకపోయినా ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసు ఇచ్చి గుమ్మగట్ట ఎంఈఓ 2 రామచంద్రను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. వెంటనే రామచంద్రను విధుల్లోకి తీసుకుని విచారణ చేపట్టి, తప్పు చేసి ఉంటే సస్పెన్షన్ చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.


**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
అనంతపురం బ్రాంచ్ (1281), ఎస్‌జె టవర్స్, విద్యుత్‌నగర్ సర్కిల్, అనంతపురం. ఫోన్. 0866-246650, Email Id: iob1281@iob.in

**లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అనంతపురం** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది. 13-08-2025**న జారీ చేసిన నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది. 13-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 8,91,347.38** పై (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఒక వేల మూడు వందల నలభై ఏడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు: శ్రీ హెచ్.రాములు,** తండ్రి: మారెన్న, **శాశ్వత చిరునామా:** డి.నెం.1-395, ఇటుకుల పల్లి గ్రామం మరియు పోస్టు, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515001 **(ఇప్పటి నుండి "ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు" గా పరిగణించబడుదురు)** వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది. 31-10-2025 స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది. 13-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 8,91,347.38 పై** (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఒక వేల మూడు వందల నలభై ఏడు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును. స్వాధీనత నోటీసు తేదీ నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ. 9,11,040.84 పై** (అక్షరాల తొమ్మిది లక్షల పదకొండు వేల నలభై రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేది వరకు చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

అనంతపురం జిల్లా, అనంతపురం రూరల్, ఇటుకలపల్లి గ్రామం మరియు పోస్టు, సర్వే నెం. 271/2ఎలోని భూమి మరియు నివాస ఇల్లు ఆస్తి. **హద్దులు: తూర్పు** : హనుమంతు గారి ఇల్లు, **పడమర** : పోరంబోకు భూమి, **ఉత్తరం** : జి.శ్రీరాములు గారి ఇల్లు, **దక్షిణం** : రోడ్డు.

తేది : 31-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: అనంతపురం — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
అనంతపురం బ్రాంచ్ (1281), ఎస్‌జె టవర్స్, విద్యుత్‌నగర్ సర్కిల్, అనంతపురం. ఫోన్. 0866-246650, Email Id: iob1281@iob.in

**లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన** (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది. 13-08-2025**న జారీ చేసిన నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది. 13-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 32,00,408.55** పై (అక్షరాల ముప్పై రెండు లక్షల నాలుగు వందల ఎనిమిది రూపాయల యాభై అయిదు పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **లీగల్ వారసులు / ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు: శ్రీ జాఫర్‌వలి కనిశెట్టిపల్లి, తండ్రి: లేటు శ్రీ కనిశెట్టిపల్లి సాదక్‌వలి మరియు శ్రీమతి షభానా బేగం మౌలివి (భార్య) శ్రీ కనిశెట్టిపల్లి సాదక్‌వలి గారి లీగల్ వారసులు. శాశ్వత చిరునామా:** డి.నెం. 11-2-46, కృష్ణదేవరాయ నగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. **కమ్యూనికేషన్ చిరునామా:** 5వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 6, సన్‌రైజ్ అపార్ట్‌మెంట్స్, అరవిందనగర్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001 **(ఇప్పటి నుండి "లీగల్ వారసులు/ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు" గా పరిగణించబడుదురు)** వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది. 30-10-2025 స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది. 13-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 32,00,408.55 పై** (అక్షరాల ముప్పై రెండు లక్షల నాలుగు వందల ఎనిమిది రూపాయల యాభై అయిదు పైసలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును. స్వాధీనత నోటీసు తేదీ నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ. 32,91,888.11 పై** + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేది వరకు చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

అనంతపురం ఆర్‌డి & ఎస్‌డి, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అనంతపురం, అరవిందనగర్, వార్డు నెం. 11, టి.ఎస్.నెం. 2678/1, 2678/2, ప్లాటు నెం. 109 మరియు 110 లోని 976.48 చ॥గ॥లలో 25 చ॥గ॥ల అవిభాజ్య వాటాతో గల భూమి అందు సన్‌రైజ్ అపార్ట్‌మెంట్స్, అయిదవ అంతస్తులోని అన్ని కామన్ ఏరియాలతో 1125 చ॥అ॥ల విస్తీర్ణంలోగల నివాస ఫ్లాట్ నెం. 6 ఆస్తి. **స్థలంకు హద్దులు: తూర్పు** : ప్లాటు నెం. 111లోని డి.నెం. 11/977తో గల వై.సోమయ్య గారి ఇల్లు, **పడమర** : ప్లాటు నెం. 108, **ఉత్తరం** : డి.నెం. 11/949తో గల శ్రీ జాకబ్ దానియల్ గారి ఇల్లు, **దక్షిణం** : 40 అ॥ల రోడ్డు. **అయిదవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 6కు హద్దులు: తూర్పు** : అయిదవ అంతస్తులోని కామన్‌కారిడార్, **పడమర** : ప్లాటు నెం. 108, **ఉత్తరం** : డి.నెం. 11/949తో గల శ్రీ జాకబ్ దానియల్ గారి ఇల్లు, **దక్షిణం** : అయిదవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 5

తేది : 30-10-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: అనంతపురం — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

04ATP03_04ATP03.qxd 03-11-2025 PM 11:12 Page 1



## ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యపరంగా వైద్య సేవలను పల్లె ప్రజలకు మరింత చేరువ చేయడానికి రాయదుర్గం నియోజకవర్గం లో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను నిర్మించబోతున్నామని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం బి.ఎన్ హళ్లి గ్రామంలో నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా పీఎం అభిమ్ అనే పథకం కింద ఏడు ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని ఒక్కోదానికి 42 లక్షల రూపాయలు చొప్పున నిర్మించబోతున్నామని తెలిపారు. ఇందులో డి హీరేహాల్ మండలానికి రెండు కనేకల్ మండలానికి రెండు బొమ్మనహాళ్ మండలానికి మూడు కేంద్రాలను నిర్మించబోతున్నామని, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కొక్కటి 36 లక్షల ఖర్చుతో నాలుగు సెంటర్లను నిర్మించబోతున్నామని తెలిపారు. అందులో బిఎన్ హళ్లి గ్రామం కూడా ఒకటి అని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య కేంద్రం సచివాలయం భవనం పక్కనే నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అసంపూర్తిగా మిగిలిపోయిన మరో 24 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు భవనాలు నిర్మాణం పూర్తి చేయడానికి మూడు కోట్ల యాభై ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఏడు కోట్ల 88 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రాయదుర్గం నియోజకవర్గంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఒక సంవత్సర కాలంలో ఇవన్నీ పూర్తి చేస్తామని అన్నారు. గ్రామస్తుల ఆరోగ్యం కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తా నని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న పంచాయతీరాజ్ డిఇ సుధాకర్ నాయక్ మండల కన్వీనర్ హనుమంతు టీడీపీ సీనియర్ నాయకుడు కాటా వెంకటేశులు సోమశేఖర్ సర్పంచులు వన్నూరు స్వామి మల్లేషప్పా అశోక్, గొల్ల వన్నూరుస్వామి గ్రామపంచాయతీ సెక్రటరీ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని

శెట్టూరు, నవంబర్ 03 ప్రభాతవార్త

మండలపరిధిలోని చెర్లోపల్లి ప్రధాన రహదారి నుంచి ఖైరేవు గ్రామానికి డీఎమ్ ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయల నిధులతో 1.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సోమవారం భూమి పూజ నిర్వహిం చారు.. భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేనికి గ్రామస్థులు ఘనంగా గజ మాలతో స్వాగతం పలికారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా పంచాయితీలల్లో వైసీపీ సానుభూతి పరులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పంచాయతీలకు నిధులు కేటాయిం చారని వారి ప్రోత్సాహంతోనే ఖైరేవు గ్రామ ప్రజల కల నెరవేరిం దన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయటంలో ముందంజలో ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీ అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే



కాలనిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని విజయ నగర్ కాలని, అనంతసాగర్ కాలని లో సోమవారం శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటిం చారు. ఈ సందర్భంగా వారు కాలనిలో పర్యటిస్తూ డ్రైనేజీ వ్యవస్త చాలా అద్దుమానంగా ఉంది. ఇలా ఉంటే రోగాలు రావా అంటూ పంచాయితీ అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేశారు. నెలకు ఒక్కసారి డ్రైనేజులు తీసినా ఇలా ఉండేదికాదు అధికారుల నిర్లక్ష్యంవల్లనే సిసి రోడ్లు కాలువలు శుభ్రంచేయలేద న్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిదాదాపు 18 నెలలు కావస్తుంది ఒక్క నెలకూడ కాలువలు తీయలేదు, గతంలో ఈ కాలనిల్లో నీటి సమస్య అధికంగా ఉందని కాలని ప్రజలు చెప్పడంతో కాలనిలో పర్యటించాం, గతం 30 సంవత్సరాల నుండి ఈ కాలనీలకు మునిసిపాలిటి నీరు వచ్చేది గత రెండు సంవత్సరాల నుండి వాటర్ ట్యాక్స్ కట్టలేదని నీళ్ళ కట్‌చేశారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ దృష్టికి కూడ తీసుక పోవడం జరిగింది. పంచాయితీ పరిదిలో క్లీనింగ్‌జరుగుతా ఉందా లేదా, కరెంట్ సమస్యలు ఉన్నాయఅని అడిగి తెలుసుకోవడం జరిగిం ది. పంచాయితీ సిబ్బందితో కొంతమేరకు ఇబ్బందిగా ఉంది వాటిని త్వొరలోనే పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ సునీత, నాయకులు పొడరాళ్ళ రవీంద్ర, టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య సాయి జయంతి ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యలు కలగకూడదు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



.సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్, నవంబర్ 03, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భ ంగా పుట్టపర్తికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని పుట్టపర్తి నియో జకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి కలెక్టరేట్లో సోమవారం సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలపై కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి మున్సిపాలిటీ అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులకు తెలిపారు. పుట్టపర్తికి విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, వైద్య చికిత్స శిబిరాలు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని వెల్లడించారు. బుక్కపట్నం, కొత్తచెరువు, ఏనుములపల్లి చెరువుల వద్ద ఈతగాలతో భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి, చెన్నై, తమిళనాడు, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్, పుట్టపర్తి రైల్వే స్టేషన్, హిందూ పురం, మడకశిర, కదిరి ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తారని వారికి ఆర్టీసీ బస్సుల అదనంగా ఏర్పాటు చేసి ప్రమాణ సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులను కోరారు. పుట్టపర్తి లో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. పుట్టపర్తికి విచ్చేసే వివిపి, వీవీఐపీ లకు మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అందుకు తగినట్టుగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు చలం ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ,జేసి మంత్రి మోర్య భరద్వారాజ్, , వెలుగు పిడి నరసయ్య, ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్, ట్రాన్స్కో ఎస్ ఈ సంపత్ ,ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ,పిఆర్ ఎస్ ఈ, ఆర్ అండ్ బి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నరసింహమూర్తి ,సమాచార శాఖ జిల్లా అధికారి పురుషోత్తం ,ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను ప్రతి ఊరిలో సరఫరా చేయాలి రైతు తిమ్మప్ప డీ కొండాపురం

### యూరియా కోసం రైతులు పడిగాపులు - ఉదయం నుండి క్యూ లైన్ లో ఉన్నా సాయంత్రం నాలుగు గంటలు కావస్తున్న అందని యూరియా - మా గోడు అధికారులకు గానీ పాలకులకు గానీ పట్టదా అని ప్రశ్నిస్తున్న రైతులు గంటల కొద్ది వేచి ఉన్న యూరియా దొరకని పరిస్థితి - అధికారుల తీరుపై మండిపడుతున్న రైతన్నలు



యూరియా కోసం బారులు తీరిన రైతులు

రాయదుర్గం రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త

రైతే దేశానికి ఆర్థిక వ్యవస్థకి వెన్నెముక అంటారు ఆరుకాలం కష్టపడి పండించే రైతన్నకు వేసిన పంటల పెరుగుదలకు ఎరువులో ముఖ్యంగా యూరియా ఎంతో కీలకమైనది. ప్రభుత్వమే యూరియాను సబ్సిడీతో రైతులకు అందజేస్తుంది. అయితే ఇటీవల కాలంలో యూరియా పంపిణీ వ్యవస్థలో అనేక లోపాలు కనిపిస్తున్నాయని వాదన బలంగా వినిపిస్తున్న మాటఇందుకు నిదర్శనమే ఫోటోలో కనిపిస్తున్న దృశ్యం. రాయదుర్గం మండల పరిధిలోని 74 ఊడే గోళం సహకార సంఘం వ్యవసాయ గోదాం లో సోమవారం ప్రభుత్వ అధికారులు యూరియా సరఫరా చేయడం జరిగింది. యూరియా పంటలకు నైట్రోజన్ అందించి పంట పెరుగుదల దిగుబడిన పెంచుతుంది సరైన సమయంలో యూరియా అందకపోతే పంట కు నష్టం కలుగుతుందనే కారణంతో రైతులు తమ పనులు పక్కన పెట్టి తెల్లవారజామునే రాయదుర్గం లోని కోతి గుట్ట వద్ద ఉన్న వ్యవసాయం గోదాముకు చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు అధికారులు యూరియా ఇవ్వడం మొదలుపెట్టారు. రైతులు అధిక సంఖ్యలో రావడంతో సరఫరా చేయడంలో చేతులెత్తేశారు. 1పర్యవేక్షణలో లోపం నాగరాజు రైతు దేవరెడ్లపల్లియూరియా సరఫరా పై కఠినమైన పర్యవేక్షణ లేకపోవడంతో గంటల తరబడి వేచి ఉన్నాము ఒక్క ఆధార్ కార్డుకు రెండు బస్తాలు ఇస్తామన్నారు కానీ పలుకుబడి ఉన్న ఒకే వ్యక్తికి 16 బస్తాలు ఇవ్వడం నా కళ్ళారా చూశాను ఇలాంటి పరిస్థితిని పట్టించుకునే నాథుడే కరువయ్యారా02 యూరియా సరఫరా లో అనేక లోపాలు ఉన్నాయి దేవేంద్ర రైతు గోనబావి సమయానికి యూరియా అందుకు పోగా రైతులు పంటలు వేయలేక పోతున్నాం సకాలంలో యూరియా దొరకక వేసి న పంట దిగుబడి అందక అంతంత మాత్రమే వస్తుంది ఫలితంగా అప్పులు పెరిగిపోతున్నాయి రైతుల ఆర్థిక స్థితి దెబ్బతి ంటుంది కొన్నిసార్లు నిరాశే రైతు ఆత్మహత్యలకు దారితీ స్తుంది03 ఎవరీ అను ప్రతి ఊరిలో సరఫరా చేయాలి తిమ్మప్ప రైతు డి కొండాపుర ంప్రభు త్వం యూరియాను ప్రతి ఊరిలో సరఫరా చేయాలని నేను షుగర్ పేషెంట్ ను ఉదయం నుండి పడిగాపులు కాస్తున్న ఎవరు పట్టించు కోలేదని ఈ పరిస్థితి మరెక్కడ రాకూడదని కోరుతున్నాను ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతులు పడుతున్న బాధలు తెలుసుకుని సక్రమంగా సరఫరా చేయాలి. ఇదే విషయంపై ప్రభాతవార్త సహకార సంఘం సీఈవో కేసి ఆంజనేయులు ని వివరణ కోరగా నేను బస్సులో ప్రయాణం చేస్తున్నాను నా మొబైల్లో ఛార్జింగ్ తక్కువగా ఉంది నేను ఇంటికి వెళ్లి తర్వాత కాల్ చేస్తాను అని చెప్పడం జరిగింది. కనీసం ఎన్ని మెట్రిక్ టన్నులు వచ్చింది ఈరోజు ఎంతమంది రైతులకు యూరియా సరఫరా చేశారు ఒక్కో ఆధార్ కార్డుకు ఎంత ఇచ్చారు అనే విషయం తెలుసుకునే లోపే ఫోన్ కట్ చేయడం జరిగింది.

## కన్నుల పండువగా శ్రీసీతారామలక్ష్మణుల తెప్పోత్సవం

### - కుటుంబ సభ్యులతో హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



తెప్పోత్సవంలో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన దృశ్యం

శింగనమల, నవంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువులో గత 600 సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంప్రదాయ వారసత్వమైన శ్రీరామ సీతా లక్ష్మణ గోళకొండ వెంకటరమణ స్వామి, శ్రీదేవి భూదేవి, ఆంజినేయస్వామి శివపార్వతుల తెప్పోత్సవ కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెప్పోత్సవంపై ఎక్కి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేవుని ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, రైతు లకు పాడి పంటలు శిరులు కురిపించాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. మా అమ్మ బండారు లీలావతి స్వగ్రామమైన శింగనమల మండల కేంద్రంలో ఈ ఉత్సవాన్ని మా చేతులు మీదుగా జరిపించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. శింగనమల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో ఎంతో భక్తి శ్రద్దలతో వేద మంత్రాల నడుమ జరిగే ఈ తెప్పోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు హాజర య్యారని, ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా బందోబస్తు చేసిన పోలీసు శాఖ వారికి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రంగరా యల చెరువు వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సొంత నిధులతో నిర్మించిన దుర్గా ఘా ట్‌ను ఆమె ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కు టుంబ సభ్యులు బండారు లీలావతి, బండారు రవికుమార్, బండారు సాయి, బండారు కిన్నెరశ్రీ, శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు, ఆయకట్టు చైర్మన్ బోయ సత్య నారాయణ, మాసుల్ చంద్రమోహన్, చలమయ్య, కాయల రమణ యాదవ్, జిసి బాబు, గంగాధర్, ఎంపిడిఓ భాస్కర్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలకు రూ.5వేల కోట్లు ఖర్చు పెట్టలేని దౌర్భాగ్య ప్రభుత్వమిది..!

### - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి - ప్రజా నిర్ణయానికి ఏ ప్రభుత్వమైనా తలొంచాల్సిందేనని స్పష్టీకరణ - ప్రజా ఉద్యమంలో భాగంగా ఉరవకొండలో కోటి సంతకాల సేకరణ



కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



సంతకాలు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త

3.5 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల నిర్మాణాల పూర్తికు 5వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేని దౌర్భాగ్య ప్రభుత్వమిదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా ప్రైవేటు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం పట్టణంలోని స్థానిక గుంతకల్లు రోడ్డువద్ద జరుగగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వ రరెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు వాటికి అనుబంధంగా హాస్పిటల్స్ నిర్మాణం చేపట్టగా 5 కాలేజీల నిర్మాణం పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటి నిర్మాణం పూర్తికు రాష్ట్ర ప్రభుత్వం 5వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టకుండా ప్రైవేటుకు అప్ప గించాలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమన్నారు. మెడికల్ కాలేజీల భూమిని ఎకరం 90 పైసలతో ఏడాదికి 5వేల రూపాయలు ఫీజు కట్టించుకొని లీజుకు ఇస్తున్నా రన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం అయితే పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షలా మారి ఒక్కో మెడికల్ సీటు 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ధర పలుకుతుందన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీక రించడమే కాకుండా ఆరోగ్యశ్రీను బలోపేతం చేసి 3,500 రోగాలకుపైగా ఆరోగ్యశ్రీలో చేర్చి 20 నుంచి 25 లక్షల రూపాయలు విలువైన వైద్యాన్ని ఉచిత వైద్యం అందించిందని కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యమై బిల్లులు అందక ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు సేవలను నిలిపివేశాయని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో మెజార్టీ ఉంది కాబట్టి తాను ఏమి చేసినా చెల్లుతుందని సీఎం చంద్రబాబు అనుకొంటున్నారని ప్రజా తీర్పుకు ఏ ప్రభుత్వమైనా తలొగ్గాల్సి ందేనని కోటి సంతకాలతో నిరూపించడానికి ప్రజా ఉద్యమాన్ని చేపట్టామని ఇందుకు విశేష స్పందన కనిపిస్తోందని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం. నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు జి.ఎర్రి స్వామి రెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వైఎస్సా ర్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం.బసవరాజు, మాజీ ఎంపీపీ ఏ.సి. ఎర్రిస్వామి, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు కె.గోవిందు, జోగి వెంకటేష్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, నాయకులు ఆమిద్యాల రాజేష్, మీరంబాషా, వద్దే ఆంజినేయులు, బి.ఆసీఫ్, అంగదాల అంజి, పచ్చి రవి, డి.సురేష్, ఉస్మాన్, కురుబ ప్రకాష్, కరూరు వెంకటేష్, సోమా శేఖర్, బెలగల్ షమ్ము, మైనుద్దీన్, నగేష్, నాగప్ప, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీల విజేత కృష్ణా జిల్లా

### - విన్నర్స్‌గా నిలిచిన అండర్-19 బాల బాలికల జట్లు - రన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా బాల బాలికల జట్లు - అట్టహాసంగా జరిగిన ట్రోఫీలు, మెడల్స్ బహుకరణ



అండర్-19 విన్నర్స్‌గా నిలిచిన కృష్ణా జిల్లా బాలుర జట్టు



విన్నర్స్‌గా నిలిచిన కృష్ణా జిల్లా బాలికల జట్టు



అండర్-19 రన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా బాలుర జట్టు



అండర్-19 రన్నర్స్‌గా నిలిచిన అనంతపురం జిల్లా బాలికల జట్టు

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త

సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణా జిల్లా బాల బాలికల జట్లు అండర్ -19 విభాగంలో విజేతలుగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించాయి. ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ 69వ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు కొనసాగాయి. చివరి రోజు పోటీలు రసవత్తరంగా ఉత్కం ఠ భరితంగా కొనసాగాయి. అండర్-19 బాల బాలికల విభాగాల్లో కృష్ణా, అనంతపురం జిల్లా జట్లు ఫైనల్ మ్యాచ్‌ల్లో తలబడగా కృష్ణా జిల్లా జట్లు విన్నర్స్‌గా నిలువగా అనంతపురం జిల్లా జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. అండర్-14 బాలుర విభాగం ఫైనల్స్‌లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా జట్లు పోటీ పడగా తూర్పు గోదావరి జిల్లా జట్లు విన్నర్స్‌గా నిలిచింది. బాలికల విభాగంలో నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లా జట్లు పోటీపడగా నెల్లూరు జిల్లా జట్టు విన్నర్స్‌గా నిలిచింది. పోటీల అనంతరం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రాజేశ్వరి అధ్యక్షతన అట్టహాసంగా జరుగగా ఎంఈవోలు హెచ్.ఈశ్వరప్ప, పి.రమా దేవి, ఎస్.కె.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, పరిశీలకులు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై రన్నర్స్, విన్నర్స్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటీల కార్యనిర్వాహక కార్యదరి ్శ చందా మారుతీప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లా రాఘవేంద్ర, కె.నాగరాజు, టి.ప్రభాకర్, బి.సంజీవకుమార్, నాగేంద్ర, కృష్ణ, జనార్ధన నాయుడు, హలీమా, ఇస్మాయిల్, సురేష్, ఓబులేసు, మౌనిక, సునీల్, బండారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను వేగంగా పరిష్కరించాలి...జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ - జి ఆర్ ఎస్ కు 435 అర్జీలు

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 3 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజ ల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 435 ఆర్జీలను స్వీకరించారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చినఅర్జీలనువేగంగాపరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలనునాణ్యతతోపరిష్క రించాలన్నారు. సీఎం పేషీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఇతర ప్రతినిధులు సిఫారసు చేసిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు డిఆర్ఓ మలోలా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని కోర్టు కేసులను పూర్తిచేసే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కంటెంట్, లోకాయుక్త, కోర్టు ఫైలింగ్ అంశాల పై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించి వాటిని సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మొదటి సోమవారం నాడు కోర్టు కేసుల విషయాలను పరిశీలించడంజరుగుతుం దన్నారు. మున్సిపల్ , సహకార, ఎస్సీ కార్పొరేషన్ , ఆర్డబ్ల్యూఎస్ గనుల శాఖ ఎక్సైజ్ ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ తదితర శాఖలు కోర్టు కేసుల కు సంబంధించిన కోర్టు పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

## ఎడిజె కోర్టు ప్రకటించడంపై ముఖ్యమంత్రికి.. నియోజకవర్గం ప్రజల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు

### - మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబర్ 3 ప్రభాతవార్త

కదిరి ప్రజల చిరకాల కోరిక ఏడిజె కోర్టును ముఖ్యమంత్రి ప్రకటించడంపై నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముందుగా ప్రపంచ కప్ సాధించిన మహిళా క్రికెట్ జట్టుకు ఎమ్మెల్యే అభినందించారు. ఈ నెల 1న పేదల సేవలో ప్రజా వేదిక కార్యక్రమంలో పెద్దన్న వారిపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కావడంతో ప్రజల్లో, తెలుగుదేశం పార్టీ నేతల్లో ఒక నమ్మకాన్ని పెంచిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబం ధించి తక్కువ సమయం ఉన్నప్పటికీ పర్యటనను జిల్లా అధికార యంత్రాంగం బాధ్యత తీసుకుని ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని విజయవంతం చేసినందుకు జిల్లా అధికార యంత్రాంగానికి నియోజకవర్గ అధికారులకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు తలుపుల మండల టిడిపి నాయకులకు ఎమ్మెల్యేమనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఏడిజె కోర్టుతో పాటు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, పాలిటెక్నిక్ పాఠశాలలకు అదనపు నిధులు రూ.7 కోట్లు కేటాయించడం, సబ్రస్తాన్ రోడ్ల నిర్మాణాలపై ముఖ్య మంత్రి చర్చించడం, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో షాధిఖానాల నిర్మాణాలు, పట్టణాల్లో డిగ్రీ కళాశాలను ఏర్పాటుతోపాటు నరసింహస్వామి ఆలయ, మాడ వీధుల అభివృద్ధి చేస్తామని ప్రకటించడం, పట్టణంలో ఇక్బాల్ రోడ్డు, స్ట్రెంతింగ్, వైండింగ్ కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లా మన్నారు. ఈ విషయంపై పట్టణ పుర ప్రముఖులతో మాట్లాడి వారి ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకుని ముందుకు పోతామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి నడిపిస్తున్న నాయకత్వం చంద్రబాబుదన్నారు. ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి పర్యటన నియోజ కవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్ట మన్నారు. అలాగే కదిరి పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహావిష్కరణకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరలోనే వస్తారని, ఆయన రాకతో కదిరి ప్రాంతానికి మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

### సమస్య పరిష్కరించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపిన బూదిలీ గ్రామస్తుడు



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, నవంబర్ 03 , ప్రభాతవార్త ప్రతినిధి

నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం, అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో..ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఇం ఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 306 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమస్య పరిష్కరించినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు గోరంట్ల మండలం బూదిలి గ్రామ నివాసి టి రాజశేఖరప్ప 1942 నుండి తమ అనుభవంలో సర్వే నెంబరు 153లో 1.75 ఎకరాల భూమిని నేటి వరకు సాగు చేసుకుం టున్నారు. అయితే ఈ భూమిని గతంలో 2022లో కొంతమంది ప్రోద్బలంతో 1బి అడంగల్ లో ఇతరుల పేరు చేర్చినారు. దీనిపై 2022 జనవరి 21 నుంచి పలుమార్లు కలెక్టరేట్లో జరిగిన స్పందన మరియు పిజిఆర్ఎస్ లలో వన్ బి అడంగల్ లో ఇతరుల పేరును తొలగించి తన పేరును చేర్చాలని టి రాజశేఖరప్ప పలుదఫాలుగా అర్జీలు ఇచ్చారు. అలాగే సంబంధిత ఆర్డీవో మరియు తాసిల్దారులకు కూడా అర్జీలు ఇచ్చారు. అయినా అతని సమస్య పరిష్కారం కాలేదు. 87 సంవత్సరాల వయసులో తిరగలేక అలసిపోయి నిరాశతో ఆరోగ్యం కూడా క్షమించిందని తన ఆవేదనను గమనించి తన సమస్యను పరిష్కరించాలని వేడుకొంటూ గత అక్టోబర్ 13వ తేదీన కలెక్టరేట్లో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు అర్జీని సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్డిఓ, ఎమ్మార్వోలకు సమస్యను పరిష్కరించేలా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్డిఓ, ఎమ్మార్వో టి రాజశేఖరప్ప సమస్యను పరిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ తన సమస్యను తాను వచ్చిన కొద్ది కాలంలోనే పరిష్కరించేందుకు చొరవ చూపి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ను అర్జీదారు టి రాజశేఖరప్ప శాలవతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.